BREAKING EDITION
బ్రేకింగ్ ఎడిషన్

Follow: @ANNTELUGU
మహా పత్రిక
ఆదివారం, హైదరాబాద్ 23-02-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
ANN తెలుగు

# గత ప్రభుత్వ నిర్లక్ష్యమే

**టన్నల్ ప్రమాదంపై విచారణ జరిపించాల్సిందే : చాడ**



**మహా, హైదరాబాద్:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంలో అనేక పరిణామాలు ఉన్నాయని అన్నారు. ఎస్ఎల్‌బీసీ ప్రపంచంలోనే అతిపెద్ద సొరంగ మార్గమని, 20 సార్లు మార్పులు చేయడం వలన సొరంగ మార్గం అంచనాలు పెరిగి మరింత ఆలస్యం జరిగిందని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ కాలంలో పనులు చేపట్టకపోవడం వలన పై కప్పు స్లాబ్ తుప్పు పట్టి ఈ ప్రమాదం జరిగిందని, గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలనే ఈ ఘటన జరిగిందని ఆయన ఆరోపించారు. 2007, 2015లో కృష్ణా నది పరివాహక ప్రాంతాలను సీపీఐ బృందం సందర్శించినప్పుడు శ్రీశైలం సొరంగ మార్గం త్వరగా పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు నీరందించాలని చెప్పామని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో పదేళ్లపాటు పనులు చేపట్టకపోవడం వలన మరింత ఆలస్యం జరిగిందన్నారు. ఈ ఘటనలో ప్రమాదానికి గురైన వారిని యుద్ధ ప్రాతిపదికన రక్షించాలని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

# అపోలో హాస్పిటల్ కు పవన్ కల్యాణ్



**మహా, హైదరాబాద్:** నగరంలోని అపోలో ఆస్పత్రిలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు పవన్‌కల్యాణ్‌కు స్కానింగ్, తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. పవన్ కల్యాణ్ హెల్త్ రిపోర్ట్స్ పరిశీలించి పలు సూచనలు చేశారు. పవన్ కళ్యాణ్ ఓ వైపు రాజకీయాలు.. మరోవైపు సినిమాలు.. ఇంకోవైపు తన నియోజకవర్గానికి సంబంధించిన పనులతో తీరిక లేకుండా ఉన్నారు. దీంతో వెన్ను నొప్పి వెంటాడుతోంది. ఇప్పటికే హైదరాబాద్ లో తన కోడలు ఉపాసనకు సంబంధించిన అపోలో హాస్పిటల్ లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అంతేకాదు త్వరలో మరికొన్ని వైద్య పరీక్షలు అవసరం ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ నెలాఖరున లేదా మార్చి మొదటి వారంలో మిగిలిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. పవన్ కల్యాణ్.. కొంతకాలంగా బ్యాక్‌పెయిన్ లాంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఆ మధ్య కేబినెట్ సమావేశానికి కూడా ఆయన దూరంగా ఉన్నారు.. ఇక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని ప్రముఖ ఆలయాలను దర్శించుకున్న సమయంలోనూ.. ఆయన ఆయుర్వేద వైద్యుల సలహాలు తీసుకున్నట్టుగా సమాచారం. ఈ సందర్భంగా ఆ వైద్యులు ఇచ్చిన కొన్ని మూలికలు కూడా తీసుకున్నట్టుగా తెలుస్తోంది.





# యాదగిరిగుట్టలో స్వర్ణ గోపురం ఆవిష్కరణ


## భక్తులకు అంకితం చేసిన రేవంత్ రెడ్డి

### మహా కుంభాభిషేకంలో రేవంత్ రెడ్డి దంపతులు

**మహా, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేకం జరిగింది. ఈ మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. స్వర్ణతాపడం కోసం రూ.80 కోట్లు ఖర్చు చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలోనే ఎత్తయిన ప్రథమ స్వర్ణతాపడ గోపురం ఇదే. విమానంపై ఉన్న నృసింహావతారాలు, కేశవ నారాయణ, లక్ష్మీ, గరుడమూర్తుల ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేశాయి. తెలంగాణ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి అలయం స్వర్ణ విమాన గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి దంపతులు గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణల మధ్య ఆవిష్కరించారు. వానమామలై మఠం31వ పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో పంచకుండాత్మక నృసింహ మహాయాగం నిర్వహించి స్వర్ణ విమాన గోపుర ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని సీఎం రేవంత్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

**40 జీవ నదుల జలాలతో..**

మహాసంప్రోక్షణకు 40జీవనదుల జలాలతో అభిషేకించి సంప్రోక్షణ చేసి స్వర్ణ విమాన గోపుర ఆవిష్కరణ క్రతువును వైదిక బృందం శాస్త్రయుక్తంగా నిర్వహించింది. స్వర్ణ విమాన గోపుర ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతుల వెంట స్థానిక ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు ఉన్నారు. అద్భుత కృష్ణ శిల్పకళా వైభవంతో నిర్మితమైన యాదగిరిగుట్ట ఆలయం స్వర్ణమయ శోభితమైన బంగారు విమాన గోపురం నేటి నుంచి భక్తులు దర్శించుకోవచ్చు. స్వర్ణ విమాన గోపురం ఎత్తు 5.05అడుగులు. వైశాల్యం 10,759చదరపు అడుగులు. 68కిలోల బంగారంతో విమాన గోపురాన్ని స్వర్ణ రేకులతో 3.80కోట్లతో స్వర్ణ తాపడం చేశారు. తాపడం అమర్చే పనులకు మొత్తం 68కిలోల బంగారం, గోల్డ్ ప్లేటింగ్ తయారీ, అమరిక పనులుకు రూ.8కోట్లు వెచ్చించారు. మార్చి 1నుంచి జరిగే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందే స్వర్ణ విమాన గోపురం ప్రతిష్టాపన పనులు పూర్తయ్యాయి. స్వర్ణ విమాన గోపురంపై ఉన్న నృసింహ అవతారాలు, విష్ణుమూర్తి, లక్ష్మీ(ఆండాళ్ అమ్మవారు), గరుడమూర్తులు భక్తులకు స్వర్ణమయంగా కనువిందు చేయనున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1నుంచి ప్రారంభమై 23వరకు కొనసాగుతాయి.





# రాజలింగమూర్తి హత్య కేసులో ఏడుగురు అరెస్ట్

## నిందితుల్లో బీఆర్ఎస్ నాయకుడు

**మహా, భూపాలపల్లి:** తెలంగాణలో సంచలనంగా మారిన భూపాలపల్లి రాజలింగమూర్తి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. తాజాగా ఈ కేసులో నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక, అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ నేత హరిబాబు కూడా ఉన్నారు. ఆయనే ప్లాన్ చేసినట్టు పోలీసులు తెలిపారు. భూపాలపల్లి రాజలింగమూర్తి హత్య కేసుకు సంబంధించిన వివరాలను తాజాగా ఎస్పీ కిరణ్ ఖరే మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ..‘రాజలింగమూర్తి హత్యకు భూ వివాదమే కారణం. సంజీవ్, రాజలింగమూర్తి మధ్య భూ వివాదం కొనసాగుతోంది. పక్కా ప్లాన్ ప్రకారమే హత్య చేశారు. కంట్లో కారం కొట్టి కత్తులతో పొడిచి హతమార్చారు. ఈ హత్యలో నలుగురు వ్యక్తులు నేరుగా పాల్గొన్నారు. మిగతా వాళ్లు వారితో టచ్‌లో ఉన్నారు.

**హరిబాబే హత్యకు స్కెచ్..**

బీఆర్ఎస్ నాయకుడు హరిబాబు ఈ హత్యకు ప్లాన్ చేసినట్లు గుర్తించాం. ప్లాన్ ప్రకారం వరంగల్‌లోని కాశీబుగ్గలో హత్యకోసం కత్తులు, రాడ్లను దుండగులు కొనుగోలు చేశారు. ఇతర కోణాల్లో కూడా పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు ఈ హత్య కేసులో పాత్రధారులు, సూత్రదారులైన ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశాం. మరికొంత మంది నిందితులు పరారీలో ఉన్నారు. ఆరు బృందాలతో కలిసి పోలీసులు వారి కోసం గాలింపు చర్యల్లో ఉన్నారు. త్వరగానే పరారీలో ఉన్న నిందితులను పట్టుకుంటామని చెప్పారు. ఇదిలా ఉండగా.. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ముఖ్య అనుచరుడే కొత్త హరిబాబు. ఈ కేసులో A1 రేణిగుంట్ల సంజీవ్.. హత్యకు ముందు, తర్వాత హరిబాబుతో టచ్‌లో ఉన్నట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ హత్య కేసుతో సంబంధం ఉన్న వారందరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ వెల్లడించారు.

# ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్





## 8 మంది కార్మికులను కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు

**మహా, నాగర్ కర్నూల్:** అచ్చంపేట మండలం దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సొరంగంలో చిక్కుకుపోయిన 8 మంది కార్మికులను రక్షించేందుకు అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కార్మికులను కాపాడేందుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆధ్వర్యంలో సహాయక బృందాలు సైతం రంగంలోకి దిగాయి. సంఘటనా స్థలంలో ఇతర అధికారులతో కలిసి కమిషనర్ రంగనాథ్ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. మరోవైపు దోమలకుంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్దకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు చేరుకున్నారు. ఆదివారం ఉదయం బేగంపేట నుంచి దోమలపెంటకు హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

**అధికారులతో సమీక్ష**

సహాయక చర్యలను పర్యవేక్షించి అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. సహాయక చర్యలపై దిశానిర్దేశం చేశారు. కార్మికులను కాపాడేందుకు టన్నెల్‌లో సహాయక చర్యలు శనివారం నుంచీ కొనసాగుతున్నాయని మంత్రి జూపల్లి వెల్లడించారు.



రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ వరకూ సహాయక బృందాలు చేరుకున్నాయని, మరికొన్ని గంటల్లో కార్మికులను రక్షిస్తామని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు.

# రేవంత్‌కు రాహుల్ గాంధీ ఫోన్





టన్నెల్ వద్ద జరుగుతున్న సహాయక చర్యల గురించి కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుకున్నారు. బాధితులను రక్షించేందుకు జరుగుతున్న చర్యలపై ఆరా తీశారు. ఇద్దరు నేతలు దాదాపు 20 నిమిషాల పాటు మాట్లాడారు. ఘటన జరిగిన వెంటనే మంత్రి ఉత్తమ్ ఘటనాస్థలికి వెళ్లారని రాహుల్‌కు రేవంత్ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెళ్లాయని వివరించారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ ఘటనపై ప్రభుత్వ చర్యలను రాహుల్ అభినందించారు. చిక్కుకున్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు